ప్రజాశక్తి
గురువారం 4 జనవరి 2024
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)



విజయవాడలో అంగన్వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు









అంగన్వాడీలపై పోలీసుల దాష్టీకం

- విజయవాడలో ఉద్రిక్తత
- బీభత్సం సృష్టించిన పోలీసులు
- పలువురికి గాయాలు
- వెయ్యి మందికిపైగా అరెస్టు



టిడిపి ఆఫీసు వద్ద బైఠాయించిన నాని, చిన్ని అనుచరులు



తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

- తిరువూరులో రణరంగం
- ఎస్ఐకు గాయాలు
- కేశినేని బ్రదర్స్ మధ్య ఆధిపత్య పోరు
- 7న చంద్రబాబు సభకు పోటాపోటీగా ఏర్పాట్లు



గాయపడిన ఎస్ఐ

వార్త మెయిన్‌లో

కుమారుడి పెళ్లికార్డు ఇవ్వడానికి అన్నను కలిశా : షర్మిల

ప్రజాశక్తి - గన్నవరం : తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను తన అన్న వై.ఎస్.జగన్మోహనరెడ్డికి ఇవ్వటానికి తాను విజయవాడ వచ్చానని వైఎస్ షర్మిల చెప్పారు. బుధవారం రాత్రి ఆమె గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. "మా అన్నయ్య జగన్ మోహన్ రెడ్డికి పెళ్లి కార్డు ఇచ్చాను, దానికి అన్నయ్య సానుకూలంగా స్పందించారు" అని తెలిపారు. ఇంకా కొంత మందికి ఇవ్వాలని, అవి మీకు చెప్పకూడదంటూ ఆమె చిరునవ్వు నవ్వారు. తాడేపల్లి వెళ్లి అక్కడ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.



క్యూలైన్లో భవానీలు; అన్నప్రసాదం అందిస్తున్న ఇఒ, చైర్మన్



భవానీ దీక్షల విరమణ ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనక దుర్గమ్మ భవానీ దీక్షల విరమణ బుధవారం ప్రారంభమైంది. వైదిక కమిటీ నేతృత్వంలో హోమగుండాలను వెలిగించి, పూజాదికాల అనంతరం దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు భవానీ దీక్షా విరమణలను ప్రారంభించారు. ఉదయం 6.30 గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కెఎస్ రామరావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భవానీలు వినాయక గుడి నుండి ప్రారంభమయ్యే క్యూలైన్ల ద్వారా ఘాట్ రోడ్ మీదుగా వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. శివాలయం మెట్ల మార్గం ద్వారా కిందకి చేరుకుని, హోమగుండం ఎదురుగా ఏర్పాటు చేసిన ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులు సమర్పించారు. ముడుపులు, కానుకలు సమర్పించుకుంటున్నారు. అనంతరం చండీయాగం ప్రారంభించారు. వినాయకుని గుడి వద్ద నుండి క్యూ లైనుల ద్వారా పెద్దఎత్తున తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. మొదటిరోజున సుమారు 70 వేల మంది వరకూ దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. భవానీల రాకతో ఆలయ పరిసరాల్లో రద్దీ నెలకొంది. కాళేశ్వరరావు మార్కెట్, లో బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

'సెంట్రల్' వైసిపిలో చిచ్చు

- మల్లాది అసంతృప్తి
- మల్లాదిని కలిసిన వెల్లంపల్లి
- ఆందోళనలకు దిగిన విష్ణు అనుయాయులు
- అనుచరుల్లో పార్టీ మార్పు మాట
- నేడు సిఎంను కలవనున్న వెలంపల్లి
- సజ్జలను కలిసిన పశ్చిమ ఇన్చార్జి ఆసీఫ్

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, విజయవాడ, వన్‌టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు వైసిపి ఇన్చార్జుల నియామకంపై అధికార పక్షంలోనే కలకలం రేగుతోంది. వైసిపి నేతలు, శ్రేణులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా సిట్టింగ్ ఎంఎల్ఎ మల్లాది విష్ణుని కాదని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాస్‌కు కేటాయించడంపై గందరగోళం నెలకొంది. దీంతో మంగళవారం రాత్రి నుంచే మల్లాది అనుచరులు ఆందోళనలకు దిగారు. బందరు రోడ్డుపై నిరసనలకు దిగడంతో కొద్దిసేపు ట్రాఫిక్ కూడా అంతరాయం ఏర్పడింది. సిఎం జగన్ తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని మల్లాదికే సెంట్రల్ సీటును కేటాయించాలని డిమాండ్ చేశారు. బుధవారం కూడా నిరసనలు కొనసాగాయి. గాంధీనగర్‌లోని ఓ కళ్యాణ మండపంలో సమావేశమైన కార్పొరేటర్లు, విష్ణు అనుయాయులు, వైసిపి నేతలు, కార్యకర్తలు....మల్లాది విష్ణుకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. విష్ణుకు మద్దతుగా పలువురు కార్పొరేటర్లు తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వీరితోపాటు పలువురు నేతలు కూడా తమ పార్టీ పదవులకు రాజీనామా చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. విజయవాడ నగరపాలక కోఆప్షన్ సభ్యులు సందెరపు జగదీష్ ఇప్పటికే తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిసింది. మున్సిపల్ కమిషనర్‌ను కలిసి తన రాజీనామాను సమర్పించినట్లు సమాచారం.

పార్టీ మార్పు మాట

ఇదిలా ఉంటే విజయవాడ పశ్చిమం నుండి సెంట్రల్‌కు ఇన్చార్జిగా వచ్చిన వెలంపల్లికి స్థానిక నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఏ మేరకు సహకరిస్తారనేది ప్రశ్నగా మారింది. తీవ్ర అసంతృప్తిలో ఉన్న మల్లాది విష్ణు అనుయాయులు వెలంపల్లిని దూరంపెట్టే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. మరో వైపు మల్లాది పార్టీ మారే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌లతో ఇప్పటికే టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. విష్ణు రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్‌తో మొదలు కావడంతో ఆ పార్టీలోకి వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. వైఎస్ షర్మిలకు ఎపి కాంగ్రెస్ పగ్గాలు అప్పజెప్పే అవకాశం ఉండటంతో మల్లాది కూడా అటువైపు వెళ్లే ఆలోచనలు చేస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

నేడు సిఎంను కలవనున్న వెలంపల్లి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని గురువారం కలిసేందుకు వెలంపల్లి శ్రీనివాసరావు అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. పశ్చిమంలో సీటు వస్తుందనుకున్న వెలంపల్లి కేటర్ అంతా షాక్‌కు గురయ్యారు. కొంతమంది కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు సిద్ధమైనా గొడవ చేయవద్దని వెలంపల్లి చెప్పినట్లు సమాచారం.

సజ్జలను కలిసిన పశ్చిమ ఇన్చార్జి ఆసీఫ్

వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన షేక్ ఆసీఫ్ బుధవారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇన్చార్జిగా అవకాశం కల్పించటం పట్ల సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

మల్లాదిని కలిసిన వెల్లంపల్లి

ఇదిలా ఉంటే నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలంపల్లి శ్రీనివాస్, ఎంఎల్‌సి రుహుల్లా తదితరులు సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణును కలిసి చర్చించినట్లు తెలిసింది. సుమారు అరగంట సేపు ఏకాంతంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. వెల్లంపల్లి నియామకం పట్ల టిడిపి మాజీ ఎంఎల్ఎ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు బుధవారం మీడియాతో మాట్లాడుతూ పశ్చిమలో చెల్లని కాసు...సెంట్రల్‌లో ఎలా చెల్లుతుందని ఎద్దేవా చేశారు.

వించిపేటపై నిర్లక్ష్యం : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాతబస్తీలో వించిపేట ప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాంత అభివృద్ధిని పాలకులు గాలికి వదిలేశారని తెలుగుదేశం పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. బుధవారం 54 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సలీమ్, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ హుస్సేన్, మౌనిక ఆధ్వర్యంలో బూత్ 200, 203, 205లలో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేశారు. వించిపేటలో ఎక్కువగా నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలవారు నివాసం వుంటున్నారని, వారికి మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలం అయిపోయిందని ధ్వజమెత్తారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో నూతననంగా మంజూరైన 339 పింఛన్లను బుధవారం స్థానిక సయ్యద్ అప్పలస్వామి కాలేజ్ నందు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతలకు, వద్యాప్య ,వితంతువులకు పెంచిన 3000 వేల రూపాయలు పింఛన్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్షి, స్టాండింగ్ కమిటీ సభ్యులు గుడివాడ నరేంద్ర, మరుపిళ్ళ రాజేష్, కార్పొరేటర్లు చలపతిరావు, ఆదిలక్ష్మి, రత్నకుమారి, అర్షద్, మాధురి లావణ్య, చైతన్య రెడ్డి, గోదావరి గంగ పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో పింఛను పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక పింఛన్లు అవ్వ తాతల ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుపతిరావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లిలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పింఛన్ పంపిణీ చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కొండపల్లిలో ఇంటింటికీ నీటి కుళాయి పథకం పనులకు రూ.55 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సినీ నిర్మాత, మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ, బాపూజీ బోర్డు హైస్కూల్ మైలవరం పూర్వ విద్యార్థి అయిన జవాజ వెంకట రామారావు మూడు కంప్యూటర్లను వితరణగా అందజేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సు చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరాన్ని గుర్తించి రామారావు స్నేహితులు డి.వరప్రసాద్, జూలకంటి ప్రసాద్, కోటేశ్వరరావు ద్వారా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ సరళ కుమారికి అందజేశారు.

రిటైర్డ్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికెట్లు అందజేత

జగ్గయ్యపేట: పట్టణంలోని ధరణికోట పెన్షన్ భవనంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ పెన్షనర్లు అందరికీ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేయనుననట్లు ఈ అవకాశాన్ని రిటైర్డ్ ఉద్యోగులు చాలామంది ఉపయోగించుకుంటున్నారని, అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంప్లాయిస్ ప్రెసిడెంట్, సెక్రటరీ వినోద్ కుమార్, ఎస్.ఎ ఘని తెలిపారు.

క్రాంతి పథకం ద్వారా కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అషీల్ బ్రీడ్ రకం కోళ్లను బుధవారం వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్ పంపిణీ చేశారు. సర్పంచ్ మల్లాది రాణితో కలిసి మండల పరిధిలోని లబ్ధిదారులకు 150 యూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ క్రాంతి పథకం ద్వారా మహిళలు ఈ కోళ్లను పెంచుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాంగ్రెసు మండల అధ్యక్షులు బొలగాని తిరుపతిరావు, సచివాలయాల కన్వీనర్ ఉయ్యారు భరత్ కుమార్ రెడ్డి, రైతు ఉత్పత్తి దారుల సంఘం మండల అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎంఇఓ కార్యాలయం ఆధునీకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దాతలు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో మండలంలోని చిల్లకల్లు గ్రామంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయ భవనం ఆధునీకరించారు. రూ.1.50 లక్షలు, న్యూహోప్ మినిస్ట్రీస్ రెవరెండ్ పి.ప్రభుదాసు, ఐరన్ మెష్‌కు మాజీ టీచర్స్ సొసైటీ అధ్యక్షురాలు ధారావత్ వేణు (స్కూల్ అసిస్టెంట్ హిందీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుమంచిపల్లి) రూ.లక్ష అందజేశారు. యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ పి.ప్రభదాసును ఎంఇఓ ఎల్ చిట్టిబాబు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సన్మానించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

జగ్గయ్యపేట: పట్టణంలోని బాలుర ఉన్నత స్కూల్‌లో బుధవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారని, మొదటి విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినపుడు చాలా మంది ప్రజలు షుగర్, బీపీ లాంటివి ఉన్నాయని తెలియని వాళ్లకు తెలియజేసినట్లు చెప్పారు. ఈ పార్టీలో, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నందుకు సంతృప్తి కలిగిందని అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, వైఎస్ఆర్సీపీ నాయకులు గింజుపల్లి కష్ణ, గుంజ లక్ష్మణ, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.**(ప్ర.వి)**



జనసేనలోకి బాడిత శంకర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మీరాకతో జనసేన పార్టీ ఇంకా బలోపేతం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే జనసేన పార్టీ రాబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలంటే పార్టీ కోసం మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాడిత శంకర్ బుధవారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. తొలుత సుమారు ఐదు వందల మంది తన అనుచరులతో గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి కార్లు, బైక్ ర్యాలీతో మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

దెబ్బతిన్న ట్యాంకర్ నుండి లిక్విడ్ లీక్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మంగళవారం తెల్లవారుజామున కంచికచర్ల నుండి విజయవాడ వైపు వెళ్ళు దారిలో జూపూడి పవన్ క్రషర్స్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ట్యాంకర్ పాక్షికంగా ధ్వంసమైంది. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామం వద్ద నిలిచిపోయిన ట్యాంకర్ నుండి ఆవిరి రూపంలో లిక్విడ్ విడుదలవడం వల్ల కళ్లు మండుతున్నాయని, చాలా ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు, ప్రయాణికులు చెబుతున్నారు. ట్యాంకర్‌ను పవన్ క్రషర్స్ వద్ద పక్కనే ఆపివేయడంతో దాని నుండి ఆవిరి రూపంలో లిక్విడ్ బయటికి వస్తూ రోడ్డు మొత్తం తడచిపోయింది. కనీసం ఆ వాహనానికి



సంబంధించిన వారెవరు ఆ ప్రాంతంలో లేకపోవడంతో దాని లోపల ఉన్న లిక్విడ్ ఎటువంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో అది దేనికి చెందిందో కూడా తెలీక స్థానికులు ఆందోళనలో పడ్డారు.

రాజకీయాలకతీతంగా పనిచేయాలి : ఆకుల


మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాస్ కుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాపు నాయకులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా పదవుల్లో ఉన్నా రాజకీయాలకు అతీతంగా కాపు కులాభివద్ధికి పనిచేయాలని రాష్ట్ర కాపు తెలగ బలిజ ఒంటరి జేఏసీ సభ్యులు ,ప్రముఖ కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో జరిగిన రాష్ట్ర కాపు తెలగ బలిజ ఒంటరి జేఏసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాపు నాయకులంతా ఐక్యంగా తమ సామాజిక వర్గ అభివృద్ధికి కషి చేయడం అవసరమని అన్నారు. పలు ఇతర కులాల నాయకులు వారు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలను పక్కనపెట్టి ఆయా కులాల అభివృద్ధికి పాటుపడుతున్న విషయాన్ని కాపు సోదరులు గుర్తించాలని ఆయన కోరారు. రాజకీయ రంగంలో, సామాజికంగా, ఆర్థికంగా, కాపులకు వారి జనాభాకు తగిన ప్రాతిపదికన అభివద్ధి ఫలాలు అందాల్సిన అవసరం ఉందని ఆకుల శ్రీనివాస్ కుమార్ విశ్లేషించారు. కాపు కార్పొరేషన్ ద్వారా ఐదేళ్లకు కలిపి పది వేల కోట్ల రూపాయలను కాపుల అభివృద్ధికి కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ కోటాలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. కాపు నాయకులు చందు జనార్ధన్, ఆకుల రామకృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న మున్సిపల్ కార్యాలయం

జగ్గయ్య పేట: పట్టణం లోని మున్సిపల్ ఆఫీస్ కార్యాల యంలో మెయిన్ ఆఫీసును ఆధునీ కరణ పనులు శర వేగంగా జరుగు తున్నా యని మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర తెలిపారు. ఈ నిర్మాణ పనులను చైర్మన్ రాఘవేంద్ర, కౌన్సిలర్లు పరిశీలించారు. సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడారు. జగ్గయ్యపేట పట్టణ అభివద్ధితో పాటు, మున్సిపల్ ఆఫీస్ కార్యాలయాన్ని కూడా ఆధునీకరిస్తున్నామని తెలిపారు. మెయిన్ ఆఫీస్ అతి త్వరలో శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా ప్రారంబొత్సవం చేయబోతున్నామని తెలియజేశారు.


కార్యాలయాన్ని పరిశీలిస్తున్న చైర్మన్, తదితరులు

9వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె


విజయవాడలో

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలో మున్సిపల్ సమ్మె గురువారం కూడా కొనసాగింది. వారి న్యాయమైన సమస్యలపై చేస్తున్న సమ్మెలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు పాల్గొన్నారు. ఇబ్రహీం పట్నంలో మున్సిపల్ కార్మికులకు ఐద్వా మహిళా సంఘం నాయకులు రామసీతా, పార్వతీ, బేబీ, వెంకట్రావమ్మ, నవీన తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు, కార్యదర్శి టి.సూరిబాబు, నాయకులు ఐద్వా నాయకులు రామసీతా, పార్వతీ, బేబీ, వెంకట్రావమ్మ, నవీన తదితరులు సంఘీభావం తెలియజేశారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె 9వ రోజుకు చేరిన కనికరం జాలీ లేని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి తక్షణమే మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఐద్వా మహిళా సంఘం నాయకులు రామసీతా, పార్వతీ, బేబీ, వెంకట్రావమ్మ, నవీన తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు, కార్యదర్శి టి.సూరిబాబు, నాయకులు దేవుళ్ళు, రమణ, ప్రసాద్, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** బయటి నుండి కొంతమంది వ్యక్తులను తీసుకొచ్చి పారిశుధ్య పనులను పోలీసుల సహకారంతో చేయించేందుకు నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ చేసిన ప్రయత్నాలను పారిశుద్ధ్య కార్మికులు బుధవారం తెల్లవారుజామున అడ్డుకున్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉంచితే కార్మికులు అడ్డుకుంటారేమని రాజుపేట ముత్తగూడెం రోడ్‌లో గల పెట్రోల్ బంక్ వద్ద కూలీలుగా తీసుకొచ్చిన వారిని కమీషనర్ పనుల్లోకి పంపుతున్నారు. దీన్ని గమనించిన పారిశుధ్య కార్మి కులు అడ్డుకున్నారు. ప్రభుత్వ మా సమస్యలు పరిష్క రించే వరకు బయట వ్యక్తులతో కూడా పనులు చేయిం చవద్దని కార్మికులు కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పనిచేసేందుకు వచ్చిన వ్యక్తులు కూడా వెళ్ళిపోయారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కొరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లోని పాత మున్సిపల్ కార్యాలయం గేటు ముందు కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు ఎలకమ్మ, సమాధానం, నరసింహారావు, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, వాటర్ వర్కర్స్, ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు సైదా, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో


జగ్గయ్యపేట


నందిగామ



గుడివాడలో...



చల్లపల్లిలో...



గుడ్లవల్లేరులో...




ఉయ్యూరులో...





మచిలీపట్నంలో...



పెదపారుపూడిలో...

ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే

జయంతి కార్యక్రమాల్లో వక్తలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మహిళల హక్కుల కోసం తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొల్లు రవీంద్ర, రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా, మహిళలు చదువుకోవడం ద్వారానే సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారిత సాధిస్తారని, వారి హక్కులను స్వేచ్ఛాయుత వాతావరణంలో పొందడానికి కావాల్సిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన ధీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్, ఇలియాస్ పాషా, వెంకన్న, లంకె నారాయణ ప్రసాద్, రాళ్లకొట్టు రాము, గోకుల్ శివ, లంకిశెట్టి నీరజ, దేవరపల్లి అనిత పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లిలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డాడ ప్రసాద్‌బాబు, కైతేపల్లి దాస్, ఉప్పల సాంబశివరావు, కేసనకుర్తి శరత్‌బాబు, చిర్ల కిషోర్, కోడూరు వెంకటేశ్వరరావు, పులివర్తి వేకటేశ్వరావు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** స్థానిక నీలకంటేశ్వరపురం ఎంపీపీ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి ధీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వి.నాగమల్లేశ్వరి, ఎన్.చంద్రకళ, కెఎల్ శ్రీనాథ్ పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఉయ్యూరు పట్టణ ఐద్వా కార్యదర్శి కీర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది ప్రశాంతి, కుట్టు శిక్షణా ఉపాధ్యాయురాలు స్వర్ణకుమారి, మచిలీపట్నం పట్టణ అధ్యక్షులు మిరియాల ఆనంద్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా ఆమె ప్రస్థానం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, పట్టణ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్, మండల అధ్యక్షుడు వినోద్ పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** స్వాతంత్ర్యానికి పూర్వమే భారత దేశంలో మహిళా విద్యకు బీజం వేసిన గొప్ప దార్శికురాలు సావిత్రిబాయి పూలే అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా శ్రావణి, రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ఆచార్యులు ఉషా, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి రామకృష్ణ, గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, వంపుగడవల చౌదరి, జున్ను నాగరాజు పాల్గొన్నారు. **పెదపారుపూడి:** గురువిందగుంట గ్రామం ఎంపీపీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కారే సర్వేశ్వరరావు, మేడపలిమి గోపాల్ రావు, దుంగా రాజకుమార్, రాంబాబు పాల్గొన్నారు. **గుడివాడ:** ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్కే జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శి ఎస్.సమీర్ మాట్లాడారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన దారం నరసింహారావు, రావులకొల్లు మల్లేశ్వరరావు, సయ్యద్ గులిపల్లి ప్రభాకర్‌రావు, నైనవరపు శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామ పంచాయతిలో సిఎంఆర్ఎఫ్ చెక్ లు మచిలీపట్నం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) బుధవారం పంపిణీ చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం కనపర్తి మాణిక్యాలరావు కుటుంబానికి రూ.36 వేలు, మట్టా సూర్యనారాయణ కుటుంబానికి రూ.30 వేలు అందజేశారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ మట్టా మోహన్‌నాంచారయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ కానూరు గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న గమ్మిడి వాకలరావుకు రూ.5 వేలు, నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ, నాయకులు గడ్డం రాజు, వంపుగడవల చౌదరి, కొట్టే వెంకట్రావు, మోకా రవి, శ్రీపతి వాకలరావు పాల్గొన్నారు.

6న ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగం మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఎఫ్) జాతీయ మహాసభ ఈనెల 6వ తేదీ శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ సువర్ణ రాజు తెలిపారు. బుధవారం ఆయన మచిలీపట్టణం 31వ డివిజన్‌లో పర్యటించి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం శర్మ, కొక్కిలిగడ్డ శ్రీకాంత్, కొడాలి ఏలియా, జునపూడి పృధ్వి పాల్గొన్నారు.

చిన్నాపురం సొసైటీ ఫర్నిచర్ జప్తు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: చిన్నాపురం పరిసర గ్రామాలకు చెందిన రైతులకు రుణమాఫీ చెలించమని హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయనందుకు మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అదేశాల మేరకు బుధవారం జిల్లా కోర్ట్ సిబ్బంది చిన్నాపురంలోని జిల్లా కోఆపరేటివ్ బ్రాంచ్‌లో 9.5 లక్షల బాకీకి సంబంధించి ఫర్నీచర్‌ను జప్తు చేశారు. చిన్నాపురం సొసైటీ పరిధిలో సుమారు 200 మందికి పైగా రైతులు గతంలో వ్యవసాయం కోసం బంగారం తాకట్టుపెట్టి రుణాలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రుణామాఫీలో కుంటి సాకులతో రైతులకు రుణామాఫీ వర్తించదని సొసైటీ నిరాకరించారు. దీంతో లోక్ అదాలత్‌లో పిటిషన్ దాఖలు చేయగా రైతులకు అనుకులంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ కృష్ణాజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, చిన్నాపురం సొసైటీ బ్రాంచ్ హైకోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టులో కూడా రైతులకు అనుకులంగా తీర్పు వచ్చింది. హైకోర్టు తీర్పు ప్రకారం సొమ్ము చెల్లించినందుకు చిన్నాపురం కెడిసిసి బ్యాంక్ ఫర్నీచర్ జప్తు చేయాలని మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కాగిత ధనలక్ష్మి మరో 16 మంది కలిసి పిటీషన్లు దాఖలు చేశారు. బుధవారం కోర్టు ఆదేశాలు మేరకు జిల్లా కోర్టు సిబ్బంది, రైతుల సమక్షంలో 8 కంప్యూటర్లు, 8 బీరువాలు , ఎల్ఈడి టివి, 6 వీల్ చైర్లు, 6 ఫ్యాన్లు, 8 ఇనుప బీరువాలు, 2 చెక్క బీరువాలు, 3 లేజర్ ప్రింటర్లు, 7 ఐరన్ చైర్లను జప్తు చేశారు. బ్రాంచ్ మేనేజర్ మద్దిల అశోక్‌కుమార్‌కి నోటీసులు జారీ చేశారు.

శ్రీ నివేదిత గురుకుల పాఠశాలకు భూమిపూజ

ప్రజాశక్తి-ఉంగుటూరు: నివేదిత గురుకులంలో బాలికలకు విద్యతో పాటు భారతీయ కళలను బోధించటం జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండలంలోని శ్రీ జయరామ విజ్ఞాన విహార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన శ్రీ నివేదిత గురుకుల పాఠశాల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ విజ్ఞాన విహార్ పాఠశాల ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు ఉన్నతమైన విలువలతో నడపబడుతున్నాయని అదే విధంగా నూతనంగా నిర్మించ తలపెట్టిన ఈ పాఠశాలలో కూడా విలువైన విద్యను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన భూమి పూజను శ్రీ విజ్ఞాన విహార్ అధ్యక్షులు బివియస్ టి సాయి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్



భారత్, విజయాదిత్య, కుమార స్వామి, పిన్నమనేని ఆసుపత్రి డైరెక్టర్ చదలవాడ సుదా, నాగేశ్వరరావు, మోహన్ స్పిన్ టెక్స్ యం డి సుదాకర్ చౌదరి పాల్గొన్నారు. శ్రీ నివేదిత గురుకులము బ్రోచర్‌ను శ్రీనివాసరావు విడుదల చేశారు.

మద్యం, నగదు స్వాధీనం

ప్రజాశక్తి-గన్నవరం: కేసరపల్లి సావరగూడెం జంక్షన్‌లో మంగళవారం రాత్రి పోలీసుల వాహన తనిఖీలలో భాగంగా ద్విచక్రవాహనం నుండి 49 మద్యం సీసాలు, మరో వ్యక్తి నుండి ఐదు బీరు బాటిల్స్, ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.5.50 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.



దీనికి సంబంధించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని సిఐ కనకారావు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు శ్రీనివాస్, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

రూ.47 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద ఎరికపాడు దిబ్బ వద్ద, కష్ణా జిల్లా ఎస్పీ జాషువా ఐపీఎస్ ఆదేశాలతో గుడివాడ డిఎస్పి పి శ్రీకాంత్ సారధ్యంలో గుడివాడ టూ టౌన్ సీఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఒక కారులో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.47.41 లక్షలను గుర్తించి స్వాధీనం చేసుకుని తదుపరి మొత్తం గుడివాడ తహశీల్దారుకి అందజేశారు.



ఈ సందర్భంగా గుడివాడ టూ టౌన్ సిఐ తులసీధర్ మాట్లాడుతూ ఎవరైనా కూడా నగదు లేవాదేవీలు భారీ మొత్తంలో తరలిస్తున్న ఎడల తగిన పత్రాలు దానికి సంబంధించినటువంటి పూర్తి సమాచారం వారి వద్ద పెట్టుకోవాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లో అధిక మొత్తాన్ని లిక్విడ్ క్యాష్ రూపంలో ఎవరూ కూడా తరలించకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.





మచిలీపట్నం కలెక్టరేట్



విజయవాడ ధర్నా చౌక్ వద్ద శ్రీనివాసరావు, మధు, వైవి

అరెస్టులు... నిర్బంధాలు

• అంగన్‌వాడీల కలెక్టరేట్ల ముట్టడి ఉద్రిక్తం • విజయవాడలో రెచ్చిపోయిన పోలీసులు

గత 22వ రోజులుగా శాంతియుతంగా అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తమ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. బుధవారం కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించారు. విజయవాడలో పోలీసులు విరుచుకుపడి పలువురు రాష్ట్ర నేతలను అరెస్టు చేశారు.

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్‌వాడీల కలెక్టరేట్ బైటాయింపు కార్యక్రమం విజయవాడ నగరంలో రణరంగంగా మారింది. అరెస్ట్‌లు, ఆందోళనలతో అట్టుడుకిపోయింది. విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా 1500 మందికి పైగా పోలీసులు అరెస్ట్ చేసి ఆయా పోలీస్టేషన్లకు, కళ్యాణమండపాలకు తరలించారు. పోలీసుల హెచ్చరికలను లెక్క చేయకుండా విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అంగన్‌వాడీలు భారీ సంఖ్యలో విజయవాడకు తరలివచ్చారు. దీంతో పోలీసులు రెచ్చిపోయి దొరికిన వారిని దొరికినట్లు ఈడ్చుకుంటూ వ్యానుల్లో పడివేశారు. ఒక వైపున సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావును పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్తుంటే కసితో రెచ్చిపోయిన గవర్నర్‌పేట సిఐ అడపా నాగమురళి వెనుక నుంచి వెంబడిస్తూ బాబూరావు చేతిని మెలితిప్పడంతో మోచేతి వరకు వాచి రక్తం కారింది. అలాగే అంగన్‌వాడీ మహిళ చేతి కండరాలు దెబ్బతిని చేయి వాచింది. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ గొంతును నొక్కేయడంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మను మహిళా పోలీసులు గోళ్లు పెట్టి పీకడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. కిందపడేసి ఈడ్చుకెళ్లడంతో బట్టలు చినిగిపోయాయి. మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులే ఈడ్చుకెళ్లి వ్యానులో పడేశారు. అరెస్టయిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమలతో పాటు పలువురు ఉన్నారు. నగరంలోని ఎఆర్ పోలీస్ గ్రౌండ్‌కు 850 మందిని, హనుమాన్‌పేటలోని దాసరి భవన్ ఎదురుగా ఉన్న శ్రీ రాజరాజేశ్వరి కళావేదిక 81, ఆటోనగర్ పోలీస్టేషన్ 15, సూర్యారావుపేట ముగ్గురిని అరెస్ట్ చేసి తరలించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట 30, వత్సవాయి 20, పెనుగంచిప్రోలు పది మందిని, నందిగామ 109, కంచికచర్ల 75, గంపలగూడెం, ఎ కొండూరు ప్రాంతంలో 75 మందిని అరెస్ట్ చేసి పోలీస్టేషన్లకు తరలించారు. సొంత పూచీకత్తుపై వీరందరినీ సాయంత్రం ఐదు గంటల సమయంలో విడుదల చేశారు.

నేతలు పరామర్శ

ఆయా పోలీస్‌స్టేషన్లలో ఉన్న నేతలను, అంగన్‌వాడీలను సిపిఎం నేతలు పరామర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా నాయకులు , పివి ఆంజనేయులు, ఎ వెంకటేశ్వరరావు, కె దుర్గారావు తదితరులు పరామర్శించారు. అరెస్టులతో ఉద్యమాలను నిలువరించలేరని హెచ్చరించారు.

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు బైఠాయించారు. సిపిఎం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, అధ్యక్షులు చౌటుపల్లి రవి, శ్రామిక మహిళ కన్వీనర్ పి ధనశ్రీ పాల్గొన్నారు. తొలుత స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ఏర్పాటు చేసిన భారీకేడ్లను తోసుకుంటూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. **ఘంటసాల:** మండల పరిధిలోని జీలగలగండి కాలనీ వద్ద అంగన్‌వాడీలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో సొమ్మసొల్లిన ఓ అంగన్‌వాడీ కార్యకర్తను చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. **మొవ్వ:** కలెక్టరేట్‌కు బయల్దేరిన అంగన్‌వాడీలను కూచిపూడి పోలీసులు నిర్బంధించారు.





విజయవాడలో అరెస్టుల పర్వం







ఎక్కడికక్కడ అడ్డగింత

తిరువూరు: తిరువూరు నుండి విజయవాడ మార్గమధ్యలో చీమలపాడులో తెల్లవారుజామున నాలుగు గంటలకు అరెస్ట్ చేసి 35 మందిని గంపలగూడెం స్టేషన్‌కి, ఏ కొండూరు స్టేషన్‌కు 27 మందిని, కంచికచర్ల పోలీస్ స్టేషన్‌కు 18 మందిని తరలించడాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు ఖండించారు. **పెనుగంచిప్రోలు:** ముళ్లపాడు అడ్డరోడ్డు హైవేపై అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఐటీయూ నాయకులను అర్ధరాత్రి హౌస్ అరెస్టు చేశారు. అరెస్టుయిన వారిని సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు పరామర్శించారు. **మైలవరం:** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ, విజయవాడ వైపు వెళ్లే బస్సులను, కార్లను పికెట్ ఏర్పాటు చేసి పోలీసులు తనిఖీలు చేపట్టారు. అంగన్‌వాడీలు కలెక్టరేట్‌కు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. **కంచికచర్ల:** మండలంలోని దొనబండ చెక్‌పోస్ట్ వద్ద విజయవాడ వెళ్తున్న అంగన్వాడీ సిబ్బంది వాహనాలను నిలిపివేశారు. సుమారు 70 మందిని కస్తూరి గార్డెన్‌కు తరలించారు. **జగ్గయ్యపేట:** చిల్లకల్లు గ్రామ సమీపంలోని టోల్ గేట్ వద్ద 50 మంది అంగన్‌వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు చిల్లకల్లు, జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్లో ఉన్న వారిని పరామర్శించారు. జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్ వద్ద బైటాయించారు. ఈ కార్యక్రమంలో కాకనబోయిన లింగారావు, కే వెంకటేశ్వరరావు, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కష్ణ, షేక్ బడే మియా, ఎస్ నాగమణి, పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** ఆర్‌టిసి బస్సులో వెళ్తున్న అంగన్‌వాడీలను చీమలపాడు వద్ద అరెస్టు చేశారు. **నందిగామ:** నందిగామ పోలీసుస్టేషన్‌లో అంగన్‌వాడీలను నిర్బంధించారు. ఓ జర్నలిస్టుపై పోలీసుల వైఖరికి నిరసనగా జర్నలిస్టు సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు.



మచిలీపట్నంలో అడ్డుకుంటున్న పోలీసులు



ఘంటసాలలో...



జగ్గయ్యపేటలో...



కంచికచర్లలో...



మైలవరంలో...



పెనుగంచిప్రోలులో...



తిరువూరులో...



అరెస్టయిన వారిని పరామర్శిస్తున్న మధు



మొవ్వలో...





మచిలీపట్నంలో ర్యాలీ

9వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె


ఉయ్యూరులో...


తాడిగడపలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీకటి రాజేష్ అన్నారు. బుధవారం ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె మద్దతు ఇచ్చి అనంతరం సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సరైనవి కావని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు .మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతయ్య బాలకష్ణ శివయ్య దుర్గమ్మ తిలక్ అమడయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** వైఎస్సార్ తాడిగడపలో మున్సిపల్ ఉద్యోగులుసమ్మె కొనసాగించారు. పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి .పుసులూరి పాతాళ లక్ష్మి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యలమల్ల సరళ, తాడిగడప మున్సిపాలిటీ కార్యదర్శి మధిర ఏడుకొండలరావు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటి యు కోశాధికారి చొప్పర రత్నకర్ణ, నల్లమోతు యమల, జంగం సుశీల, దొడ్డ సంతోష్ అమ్మ, గోగులమూడి కుమారి, గెత్తన కుమారి, పద్మ. సిహెచ్ భవాని పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం ఉధృతం : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి లేదంటే దశాల వారీగా ఉద్యమం తీవ్రతరం చేస్తాం అని యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు కెఏ ఉమమహేశ్వరరావు, ఎస్ పి మనోహర్ కుమార్ లు హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి పోరాటంలో భాగంగా యు టి ఎఫ్ కష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో 12 గంటల పాటు అనగా ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పోరుబాట పేరుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు కెఏ ఉమమహేశ్వరరావు, ఎస్పి మనోహర్ కుమార్ లు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రతినెలా ఒకటవ తేదీన జీతం, మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరిత వాతావరణం అని ఇవీ 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ చెప్పి మాట తప్పారన్నారు. సకాలంలో జీతాలు రానందున బ్యాంకుల్లో చేసిన అప్పులకు పెనాల్టీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో దశల వారీ పోరాటం ఉదతం చేస్తామని హెచ్చరించారు. యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. కానకరావు, జె.లెనిన్ బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.ప్రభాకరరావు ,జిల్లా సహాధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సేన్, జె.ఝూన్సీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె. భగీరథి తో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అవనిగడ్డలో క్రికెట్ ఆడుతున్న ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాబు

' ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ డిగ్రీ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆడదాం ఆంధ్ర క్రికెట్ ప్రారంభత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడా హబ్ గా మార్చాలనేది ముఖ్యమంత్రి లక్ష్మమన్నారు. అనంతరం ఆయన స్వయంగా క్రికెట్ ఆడి అలరించారు. ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వర రావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ది డ్ల వెంకటేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా సచివాలయాల క్రీడా పోటీలు ముగిసినట్లు గన్నవరం మండల పరిషత్ అధికారి ఇ.సత్య కుమార్ బుధవారం తెలిపారు. జనవరి 10తేదీ నుండి ప్రారంభం కానున్న గన్నవరం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు (కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్) ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సత్యకుమార్ తెలిపారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని 17 గ్రామ సచివాలయంలోని, డోకిపర్రు సచివాలయంల పరిధిలో క్రికెట్ జట్లు డోకిపర్రు జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్‌లో వేణుతురుమిల్లి సచివాలయ పరిధిలోని క్రికెట్ జట్టు కౌతవరం జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్ లో క్రికెట్, బాల్మెంటన్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్ , ఇన్ చార్జ్ ఎంపీడీవో వి. దిలీప్ కుమార్, మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, సర్పంచులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని ,గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె బుధవారానికి 15 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు , ఎస్.శివ నాగరాజులు మాట్లాడుతూ ఉద్యోగులు శాంతి యుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నదని మండి పడ్డారు. ఈ సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి శ్రామిక మహిళ కన్వీనర్ పి ధనశ్రీ , యు టి ఎఫ్ కష్ణాజిల్లా శాఖ కార్యదర్శి ఎల్. నరేంద్ర, మహిళా కార్యదర్శి ఏ వి. వరలక్ష్మి , పూర్వపు కార్యదర్శి కె. ఎల్. శ్రీనాథ్ . గుడ్లవల్లేరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరోగ్యం, హరి, శ్రీనివాస్ ,లు సంఘీభావం తెలిపిన సమ్మెలో ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం. నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

22న ఫొటోఓటర్ల తుది జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 22న ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రకటించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం, ఎన్నికల ముందస్తు కార్యక్రమాలపై తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈనెల 22 నాటికి ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రకటించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో వున్న 6, 7, 8 ఫారాల పరిష్కారం, ఓటర్ల నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు (1012 ప్రదేశాలలో) ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో కొన్ని మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు వాటిని గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు. డిఆర్ఓ పెద్దిరోజా, వైఎస్ఆర్సిపి, టిడిపి, ఐ ఎన్ సి, సిపిఐ ఎం, బిజెపి ప్రతినిధులు షేక్ సిలార్ దాదా, బత్తిన దాస్, సత్యనారాయణ, కొడాలి శర్మ, పంతం గజేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం

ప్రజాశక్తి - గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని మున్సిపల్ కమిషనర్ వి మురళీకష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక 21 వ వార్డు మందపాడు, 26వ వార్డు కార్మిక నగర్లో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, ఎంవీ నారాయణరెడ్డి, వార్డు పెద్దలు పాల్గొని ఆరోగ్య సురక్ష క్యాంపులో వసతులు మందుల పంపిణీని పరిశీలించారు.

విద్యార్థిని మృతిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి-కంకిపాడు : విద్యార్థిని మృతికి కారణమైన కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ చైతన్య కళాశాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకో వాలని ఎస్ ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. పెనమలూరు మండలం కానూరులోని నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని అనుశ్రీ కళాశాల ఫీజుల ఒత్తిడితో హాస్టల్‌లో ఉరి వేసుకుని చనిపోవడం బాధాకరమన్నారు. ఈ సంఘటనలో ఇంతవరకు విద్యాశాఖ అధికారులు ఆ కళాశాలపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని, కార్పొరేట్ కాలేజీలకి విద్యాశాఖ తొత్తులుగా వ్యవరిస్తోందని దుయ్యబట్టారు. అనుమతులు లేని కళాశాలను వెరిఫికేషన్ చేసి గుర్తింపు రద్దు చేయాలని, 2024 ఎడ్యుకేషన్ లో అడ్మిషన్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రేమ్.కుమార్, లిజిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రాజేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

వెటర్నరీ అంతర్ కళాశాలల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయము పరిధిలోని నాలుగు పశు వైద్య కళాశాలలు మరియు ఒక డైరీ టెక్నాలజీ కళాశాలల నడుమ 12 వ అంతర కళాశాల ఆటలు మరియు సాంస్కతిక పోటీలు గన్నవరం ఎన్. టి. ఆర్ పశు వైద్య కళాశాలలో బుధవారం జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అధ్యక్షత వహించారు. ఎన్‌టిఆర్ పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. వి. ఎస్. కిషోర్ ఎన్‌సిసి ఆఫీసర్ అజిత్ సింగ్ రాథోడ్, వివిధ కళాశాలల నుండి వచ్చిన ఫీజికల్ డైరెక్టర్స్, విద్యార్థులు పాల్గొ న్నారు.

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చంద్రాల గ్రామాల్లో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము,మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు టిడిపి, జనసెన శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పిటిసి మాజీ ఉపాధ్యక్షులు శాయన పుష్పావతి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, కొసరాజు బాపయ్య చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, జనసేన జిల్లా కార్యదర్శి జగన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షఉరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం 71 ఒకటవ బూతు పరిధిలో బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తెలుసు కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, కష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు 190వ పోలింగ్ బూత్ పరిధిలో బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడూరు మండల మాజీ జడ్పిటిసి బండే శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, వీరంకి వెంకటేశ్వరరావు ,పిల్లి మల్లికార్జునరావు, మల్లాది ప్రసాద్, మాలంపాటి శ్రీమన్నారాయణ, దామర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరులో...


చల్లపల్లిలో...

సంక్షేమంలో ఆదర్శం

- పెంచిన పెన్షన్ పంపిణీలో మంత్రి జోగి, కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా), బంటుమిల్లి : ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలుస్తూ ప్రజా సంక్షేమం, అభివద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు కింద సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తోందని మంత్రి జోగి రమేష్, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా పెన్షన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి ఇచ్చే కార్యక్రమాన్ని బుధవారం కాకినాడలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బంటుమిల్లిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ లబ్ధిదారులకు పెంచినను అందించారు. వర్చువల్‌గా విజయవాడ కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ టి.చంద్రశేఖర్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పెంపు మెగా చెక్ అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ 17 కేటగిరీల్లో 2,36,041 మందికి రూ.65.54 కోట్లు అందించినట్లు తెలిపారు. ఏడు కేటగిరీలకు చెందిన 2,02,720 మందికి రూ.3 వేలకు పెంపు వర్తిస్తుందని వివరించారు. ఈ పెంపు ద్వారా రూ. 5.06 కోట్ల మేర అదనపు లబ్ధి జరగనుందన్నారు. మచిలీపట్నం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 2,45,783 మంది లబ్ధిదారులు రూ.3 వేల పెన్షన్ పొందుతున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు రు.72.52 కోట్ల మెగా నమూనా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నర్ షేక్ దిల్షాద్ నజరానా డిఆర్‌డిఎ పీడీ ప్రసాద్, వైసిపి నాయకులు పేర్ని కష్ణమూర్తి పాల్గొన్నారు. బంటుమిల్లిలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్‌రావు, ఎంపిపి వెలివెల చిన్నబాబు, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, జడ్పిటిసి మలిశెట్టి వెంకట రమణ బంటుమిల్లి ప్రెసిడెంట్ సుజ్ఞానం కష్ణవేణి ఎంపీటీసీ కమల్ భాష రాజిబాబు నాగార్జున ఏకుల శివ మాదాసు వెంకటేశ్వరావు, తహశీల్దారు మొరాల సత్యనారాయణ ఎంపీడీవో స్వర్ణ భారతి పాల్గొన్నారు.



పింఛన్ల చెక్కు అందిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఢిల్లీరావు



పింఛన్ల చెక్కు అందిస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఈ గొడవ ఎప్పుడో జరగాల్సింది : ఎంపి కేశినేని

ప్రజాశక్తి - తిరువూరు : "నాకున్న టెంపర్‌కు ఈగొడవ ఎప్పుడో జరగాల్సింది, ఇది జరగటం దురదష్టకరమైనప్పటికీ జరగటం మంచిదైంది, ఎక్కడో ఒక చోట దీనికి పుల్‌స్టాప్ పడాలి కాబట్టి అది ఈరోజున తిరువూరులో ముగిసింది" అని విజయవాడ ఎంపీ కేసినేని నాని పేర్కొన్నారు. ఎంపి కేశినేని బుధవారం తిరువూరులో మీడియాతో మాట్లాడుతూ చిన్ని టిడిపికి సబంధించిన వ్యక్తికాదన్నారు. ఈనేపథ్యంలోనే సమావేశానికి చిన్ని హాజరవద్దని తన అభిమానులు అడ్డుకున్నారని అన్నారు. సంవత్సరం నుండి చిన్ని తన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, తిరుగుతుండటం, అనేక సమావేశాల్లో తనను అవమానపరిచేవిధంగా మాట్లా డుతుండడం వంటి వాటిని పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పారు. చంద్రబాబు సభను జయప్రదం చేయడం తన బాధ్యతన్నారు. ఏమి సంబంధముందని చిన్ని తిరువూరు వచ్చారని ఎంపీ ప్రశ్నించారు. అందుకే కార్యక ర్తలు ఆయన రావద్దని ఆందోళన చేయాల్సివచ్చిందని, ఇవన్నీ సహజమేనని అన్నారు. టిడిపి తిరువూరు నియోజవర్గ ఇన్చార్జి ఎస్.దేవదత్తు అన్ ఫిట్ అని, ఆయన టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీకి కూడా పనికిరారని, సమన్వయలోపం ఉందని ఎంపీ అన్నారు. "పనికొచ్చే పువ్వు కావాలి కానీ పనికిరాని పువ్వు ఎందుకు?" అంటూ దేవదత్తునుద్దేశించి వ్యాఖ్యానించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు పాల్గొన్నారు.

దళితులంటే నానికి గౌరవం లేదు

టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి దేవదత్

తాను టిడిపి అధినేత చంద్రబాబు నియమిస్తే తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్నానని, కానీ విజయవాడ ఎంపీ కేసినేని శ్రీనివాస్(నాని) తన కార్యాలయానికి వచ్చి తననే 'గెటవుట్, నాన్సెన్స్" అనటం దళితుడినైన తనను అవమానించడమేనని ఎస్.దేవదత్తు పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన పార్టీ కార్యాలయంలో చిన్నితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపితో కుమ్మక్కై తనొక్కడే ఎంపిగా నాని గెలిచారన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో టిడిపి అభ్యర్థుల ఓటమికి నానీయే కారణమని ఆరోపించారు. దళితులకు నాని ఏమాత్రం గౌరవం ఇవ్వరని, తిరువూరులో జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణ అని అన్నారు.

బాహాబాహీ

తెలుగు తమ్ముళ్లు బాహాబాహీకి దిగారు. ఒకరిపై ఒకరు కుర్చీలు, చెప్పులు, బకెట్లు విసురున్నారు. చివరికి ఎస్ఐ తల పగలకొట్టేవరకు వెళ్లింది వారి రణరంగం. ఈ ఘటన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో బుధవారం చోటుచేసుకుంది. ఈనెల 7న టిడిపి అధినేత చంద్రబాబు తిరువూరులో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు బుధవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. సాయంత్రం మూడు గంటలకు జరగాల్సిన సమావేశం జరగాల్సి ఉంది. 4 నాలుగు గంటలకు ఎంపి కేశినేని నాని టిడిపి కార్యాలయానికి తన అనుచరులతో వచ్చారు. సమావేశం జరిగే వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపి నాని ఫోటో చిన్నదిగాను, చిన్ని ఫొటో పెద్దదిగానూ ఉంది. దీంతో ఎంపి నాని అనుచరులు గొడవకు దిగారు. ఆ ఫ్లెక్సీని చించేసి "జై నాని" అంటూ నినాదాలు చేశారు. కుర్చీలను పైకి విసిరేశారు. ఈ తతంగం సుమారు గంటపాటు సాగింది. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.దేవదత్‌పైకి కూడా కుర్చీ విసిరేశారు. అది ఆయనకు తగలకుండా పక్కగుండా వెళ్లి పడింది. దీంతో ఆయన చేతులెత్తి దణ్ణంపెడుతూ కార్యాలయంలోకి వెళ్లిపోయారు.

పోలీసుల దాష్టీకం గర్హనీయం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

విజయవాడ : అంగన్వాడీలపై, నేతలపైనా పోలీసుల దాష్టీకాన్ని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీలు శాంతియుతంగా గత 23 రోజుల నుండి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో తమ బాధలు చెప్పుకునేందుకు కలెక్టరేట్‌కు వెళుతున్న వారిని ముందు రోజు నుండే పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. ఇళ్ల వద్ద పోలీసు నిఘా ఉంచడంతోపాటు మంగళవారం అర్థరాత్రి నుండే జిల్లా నలుమూలల నుండి వస్తున్న అంగన్వాడీలను అడ్డగించి అరెస్టులు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. సమస్య పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బెదిరింపు చర్యలను మానుకోవాలని హితవు పలికారు. విజయవాడలో అంగన్వాడీలపై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన గవర్నరుపేట సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిఐటియు ఖండన

అంగన్వాడీలపై దాష్టీకాన్ని సిఐటియు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, చౌటపల్లి రవి, మాదల వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కైలే

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని పెనమకూరు గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన సచివాలయం, వెల్నెస్ సెంటర్, ఆర్‌బికే కేంద్రం, సిసి రోడ్లను ప్రారంభించారు. సర్పంచి నందేటి గంగాభవాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పరిపాలనను ప్రజల వద్దకు తీసుకురావడానికి గ్రామాల్లో సచివాలయాల నిర్మాణాలతో పాటు ఆర్బికే కేంద్రాలు వెల్నెస్ సెంటర్ లాంటివి ప్రజలకు అందుబాటులో ఉంచుతోందన్నారు. ఈ సందర్భంగా పెంచిన మూడు వేల రూపాయల పెన్షన్ లబ్ధిదారులకు అందించారు. అనంతరం కనకవల్లి లో నూతనంగా నిర్మించిన బర్యల్ గ్రౌండు ప్రహరీ గోడ కర్మల ఘాట్ను ప్రారంభించారు. కనకవల్లి సర్పంచి పి వీఎన్ శర్మ, ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి,జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,ఎంపీటీసీ మరీదు మధుబాబు, ఎంపీడీవో టి స్వర్ణలత,తాసిల్దారు కుసుమకుమారి పాల్గొన్నారు.

6 నుంచి వికలాంగులకు బస్సు పాసులు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 6వ తేదీ నుండి అవనిగడ్డ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వారికి బస్సు పాసులు అందజేయనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బస్సు పాసులు అందజేయనున్నట్లు చెప్పారు. వివిధ రకాల వైకల్యం గల వారు సంబంధిత మెడికల్ సర్టిఫికెట్(సదరన్ సర్టిఫికెట్) రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు కాపీ తీసుకొని బస్సు డిపో నందు గల బస్సు పాస్ కౌంటర్ నందు చూపించి కొత్త బస్పాసులు లేని వారు రెన్యువల్ చేయించుకోవాలని కోరారు.

మెరుగైన వైద్యమందించాలి : కొడాలి నాని

ప్రజాశక్తి గుడివాడ : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కప అనే యువతికి మెరుగైన వైద్యం అందించేలా సహకరించాలని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని)కి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని కొడాలి నాని స్వగహం వద్ద గాయపడిన యువతికి సహాయం అందించాలని కోరడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవికి ఫోన్ చేసి గాయపడిన యువతికి అందిస్తున్న చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమనుకుంటే మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఉన్నత హాస్పిటల్ కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 25 లక్షలకు పెంచిన దృష్ట్యా వైద్య చికిత్సలు విషయమై ఆందోళన చెందనవసరం లేదన్నారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను నాయకులు పాల్గొని చర్చించారు.

16వ రోజుకు న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల హక్కులను కాలరాసే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (భూ హక్కు చట్టం) యాక్ట్ నెంబర్ 27 ఆఫ్ 2023 వెంటనే రద్దు చేయాలని రాష్ట్రంలోని అన్ని కోర్టులలోని న్యాయ వాదులతో పాటుగా.. మచిలీపట్నం న్యాయవాదుల సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంకి 16 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ ప్రజల హక్కులను కాలరాసే ఆంధ్రప్రదేశ్ నూతన భూ హక్కు చట్టం అలా ప్రజల ఆస్తులకు మరియు హక్కులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఉపాధ్యక్షులు మట్టా వెంకట సుబ్బారావు సీనియర్ న్యాయవాదులు పి. సూర్య ప్రకాష్, వి కష్ణ పరమాత్మ పుప్పాల సూరిబాబు, సుధీర్, రామకష్ణ,డి



దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

పోతురాజు, పి శ్రీనివాస్ జి వెంకటేశ్వరరావు, మహిళా న్యాయవాదులు, అజ్మతున్నీసా బేగం, , సర్వా లలిత కుమారి లావణ్య, నాగరాజు గుమస్తాల సంఘ ప్రధాన కార్యదర్శి పివి పణికుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

పాపవినాశనంలో ఇసుక అక్రమ తవ్వకాలు



అక్రమ తవ్వకాలు సాగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : అక్రమార్కుల ఇసుక దందాతో కష్ణమ్మకు గుండె కోతను విధిస్తున్నారు. టిప్పర్ల టిప్పర్ల కొలది భారీగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నా, సిఆర్ జెడ్ నిబంధనలను తుంగలో తొక్కి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా రెవెన్యూ యంత్రాంగం నుంచి స్పందన లేదు. ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనంలో ఇసుక అక్రమ తోలకాలు గత రెండు రోజుల నుంచి జరుగుతున్నాయి. టిప్పర్ల టిప్పర్ల కొలది ఇసుక బయటికి తరలివెళ్తున్నా అసలు పట్టించుకున్న వారే లేరు. మండలంలోని భారీ స్థాయిలో ఇసుక తోలకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు.

ఎలాంటి అనుమతులు లేవు : తహసీల్దార్

పాపవినాశనం ఇసుక క్వారీ నుంచి ఇసుక తోలకాలకు ఎలాంటి అనుమతి లేదని తహసీల్దార్ బి.రామానాయక్ తెలిపారు. ఈ విషయమై ఆయనను వివరణ కోరగా, ఘంటసాల మండలంలో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. అయితే మండలంలో రాత్రి వేళలో ఇసుక, బుసక తవ్వకాలు జరుగుతున్నా తహసీల్దార్ ఎప్పుడు ఒక్కటే సమాధానం చెబుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నెల రోజుల క్రితం కూడా వందలాది టిప్పర్లలో బుసక శ్రీకాకుళం నుంచి బయటి ప్రాంతాలకు తరలివెళ్తున్నా తహసీల్దార్కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి అక్రమ తోలకాలను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడరూరల్: ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలో ఇచ్చిన మాటను నెరవేర్చారని వైకాపా నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ పేర్కొన్నారు. గుడివాడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం వైఎస్ఆర్ సామాజిక పెక్షన్ పెంపుదల ఉత్సవాలలో భాగంగా లబ్ధిదారులకు రూ.3000లు పంపిణీ చేశారు. ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటీసీ గోళ్ల రామకృష్ణ, వైకాపా మండలాధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మట్టా నాగమణి, వ్యవసాయ మార్కెట్ సలహా ఛైర్మన్ మేకల సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** రాష్ట్రంలోని పేద ప్రజల కోసం జగనన్న ప్రవేశపెట్టిన వై యస్ ఆర్ పెన్షన్ కానుక పెంపు పథకంకు అనూహ్య స్పందన వచ్చిందని సర్పంచ్ సరిపల్లి కమలా కిరణ్ అన్నారు. ప్రభుత్వం పెంచిన పెన్షన్ 3,000 వేల రూపాయలను బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. బాపుల పాడు మండల పార్టీ అధ్యక్షుడు నక్కా గాంధీ, అవిర్నేని శేషగిరిరావు, ఎంపిపి యరగొర్ల నాగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగా భవానీ, ఉప సర్పంచ్ దుట్టా శీవన్నారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధిలోని లంకమవానియంలో ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి పెంచిన మూడువేల రూపాయల పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. నూతనంగా మంజూరైన పింఛన్ల లబ్ధిదారులు కూడా మంజూరు పత్రాలను అందజేశారు. ఎంపీపీ తుంగల సుమితి దేవి, లక్ష్మీ నారాయణ, సింహాద్రి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు, ఉమా మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** రాష్ట్రంలో పేద ప్రజల కోసం జగనన్న ప్రవేశపెట్టిన వైయస్ఆర్ పెన్షన్ కానుక పథకంకు అనూహ్య స్పందన వచ్చిందని ఎంపిపి వడ్లమూడి సరోజినీ అన్నారు. మండలంలోని మానికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్ స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించిన పెన్షన్ సభలో లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. వైయస్సార్ మండల అధ్యక్షుడు వింత శంకర్ రెడ్డి, ఎంపిడిఓ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పవన్ సమక్షంలో జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేకనూరు గ్రామానికి చెందిన అక్షయ డెవలపర్స్ ఎండి మాదివాడ వెంకటకష్ణ(క్రిస్టియన్) బుధవారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరి పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీలో చేరారు. ఆయనకు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటకష్ణ మాట్లాడుతూ వేకనూరు గ్రామంలో ఫ్రాక్షన్ హత్యలు జరుగుతున్న సందర్భంలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు స్వామి వివేకానంద యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా కన్వర్ట్ క్రిస్టియన్ గా మారిన తర్వాత అక్షయ డెవలపర్స్ ద్వారా వద్ధాశ్రమాలలో వద్ధులకు సేవా కార్యక్రమాలు, అదేవిధంగా అనేక సందర్భాలలో పేదలు అనాధలు దిక్కులేని వారికి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. రాజకీయాల్లో చేరి సేవ చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఆశయాలు లక్ష్యాలు నచ్చి ఆ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. జనసేన పార్టీలో చేరిన అక్షయ డెవలపర్స్ ఎండి మాదివాడ వెంకటకష్ణ(క్రిస్టియన్) ను ఆనగడ్డ నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణు గోపాలరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు బాబు, నియోజకవర్గ నాయకులు చిలకలపూడి పాపారావు తదితరులు వెంకటకష్ణకు అభినందనలు తెలిపారు





యార్లగడ్డ కుమార్తెకు చంద్రబాబు ఆశీర్వచనం



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు కుమార్తె సహస్ర నూతన వస్త్ర బహూకరణ వేడుకలు గన్నవరం లోని ఎస్.ఎం. కన్వెన్షన్ లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విచ్చేసి సహస్రను ఆశీర్వదించారు. ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, రాష్ట్ర మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కొల్లు రవీంద్ర, మండలి బుద్ధ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, శాసనసభ్యులు, నిమ్మకాయల చినరాజప్ప,గద్దె రామ్మోహన్, వసంత కష్ణ ప్రసాద్, ఉండవల్లి శ్రీదేవి, ఎం.ఎల్.సి పరుచూరి అశోక్ బాబు,మాజీ ఎంపీలు కంభంపాటి రమోహన్ రావు, కొనకళ్ళ నారాయణ, మాగంటి బాబు, బాడిగ రామకష్ణ, మాజీ శాసనసభ్యులు బోడె ప్రసాద్, రావి వెంకటేశ్వర రావు, జలీల్ ఖాన్, గంట మురళీ కష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీ సహస్రను దీవించారు.

కొండాలమ్మను దర్శించుకున్న మంత్రి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బుధవారం దర్శనం చేసుకున్నారు. ఆయనకు ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రము, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరు సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ కుమారుడు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయాలలో మంత్రి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పెడన : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కుటుంబ సమేతంగా పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో చారిత్రక కట్టడం కలిగిన శ్రీ అగస్టేశ్వర స్వామి సమేత గంగా పార్వతీల (శివాలయం) ఆలయం. పట్టణ గ్రామ దేవత అయిన శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయాల్లో పలు పూజలు నిర్వహించారు. ఆలయాల ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు మంత్రి జోగి రమేష్ కు ఆలయ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి తమకు పవన్ కళ్యాణ్ మేలు చేస్తాడని చెబుతూ జనసేన పార్టీ నాయకులు గుడివాడ శేషబాబు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయం వద్ద నాగాయలంక అవనిగడ్డ కోడూరు మండలాలకు చెందిన 50 మంది ఎస్టీ సామాజిక వర్గాల వారు జనసేన పార్టీలో చేరారు. వారిని జనసేన పార్టీ ఉమ్మడి కష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. యానాది మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క విజయబాబుతోపాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధితులకు సాయం



అగ్నిప్రమాద బాధితులకు సాయం చేస్తున్న వర్ల కుమార్‌రాజా

ప్రజాశక్తి-పమిడిముక్కల : తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమానికి పాటు పడుతుందని పామర్రు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలం లోని హనుమంతపురంలో ఇటీవల ఇల్లు కాలిపోయిన కాగిత కాకానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి వెంకటేశ్వరరావు, లింగమనేని బాబురావు, కొల్లూరు జయచంద్ర, ఇంటూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పుస్తకాలతో అనుబంధం పెంచాలి


మాట్లాడుతున్న లక్ష్మయ్య

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పిల్లలకు పుస్తకాలతో అనుబంధం పెంచే దిశగా బాలసాహిత్యరంగంలో నేషనల్ బుక్ ట్రస్ట్ చేస్తున్న కషి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ప్రశంసలు పొందాయని పుస్తక మహోత్సవ సంఘం కార్యదర్శి కె.లక్ష్మయ్య అన్నారు. దేశవ్యాప్తంగా సంచార గ్రంథాలయాలు, పుస్తక మహోత్సవాలు, ప్రదర్శనలు నేషనల్ బుక్ ట్రస్టే ప్రారంభించిందని వివరించారు. పిల్లలతో పుస్తకాలు చదివించడం, రాయించడం, అవసరమైన పుస్తకాలు ప్రచురించడంలో సంస్థ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవం ఏడో రోజు బుధవారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వారి పిల్లల పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహించారు. 'చికా చిక్ చిక్', 'నా ఫుట్‌బాల్', 'ఛుట్కీ' 'భీం సేన్ జోషి' , 'గోవా' 'నీలు-పీలు' పిల్లల పుస్తకాలను ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ముంజులూరి కష్ణకుమారి, పుస్తక మహోత్సవ సంఘం కార్యదర్శి కె.లక్ష్మయ్య, ఇంద్రాణి, డా.మురహరిరావు ఉమా గాంధీ, రావెళ్ల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ముంజులూరి కష్ణకుమారి మాట్లాడుతూ పిల్లలకు పుస్తకాలపై ఆసక్తి కలిగించాల్సిన బాధ్యత పెద్దలదేనన్నారు. ఆ దిశగా నేషనల్ బుక్ ట్రస్ట్ చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాల విద్యార్థినులు చైతన్య, రాజ్యలక్ష్మి, జ్ఞాన ప్రసూన పుస్తకాలను సభకు పరిచయం చేశారు. నేషనల్ బుక్ ట్రస్ట్ బాధ్యులు పత్తిపాక మోహన్ సభను నిర్వహించారు. పిల్లలకు పుస్తకాలతో, సాహిత్యంతో అనుబంధం పెంచితే అది విద్యారంగ అభివద్ధికి, సామాజికి అభివద్ధికి దోహదం చేస్తుందిన విద్యావేత్త ఇంద్రాణి అన్నారు. పిల్లలకు పుస్తకాలను చదవడం అలవాటు చేస్తే వారు అనేక విజయాలను సాధించగలరని రావెళ్ల శ్రీనివాసరావు అన్నారు. ఉమాగాంధీ మాట్లాడుతూ మంచి కథల ద్వారా పిల్లలోని అద్భుతమైన భావ వ్యక్తీకరణాశక్తిని వెలికి తీయవచ్చన్నారు.

పోతన భాగవతం ఒక అవిభాజ్య భాగం

తెలుగువారి నిత్యజీవితంలో పోతన భాగవతం విడదీయరాని భాగంగా ఉండేదని ఆకాశవాణి విజయవాడ కేంద్రం పూర్వ సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం ఏడో రోజు బుధవారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించిన మొదటి సభలో డాక్టర్ జంధ్యాల పరదేశి బాబు రచించిన 'భాగవత కథామతం' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. నేటి తరం భాగవతంలోని ముఖ్య ఘట్టాలను అర్థం చేసుకునేందుకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. సాహితీ పోషకులు గోళ్ల నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు. బాలాంత్రపు ప్రసూన, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డా.కావూరి సత్యవతి తదితరులు తమ ప్రసంగాలలో భాగవత విశిష్టతను, రచయిత రచనాశైలిని ప్రశంసించారు.

సావిత్రీబాయి స్ఫూర్తి అజరామరం

భారత జాతీయ స్త్రీవాద ఉద్యమంపై సావిత్రీబాయి పూలే స్ఫూర్తి అజరామరమని స్త్రీవాద కార్యకర్త బిఎం లీలాకుమారి అన్నారు. సావిత్రీ బాయి పూలే 193వ జయంతి సందర్భంగా లోకాయత పబ్లికేషన్స్ వారు విజయవాడ పుస్తక మహోత్సవం ఏడో రోజు బుధవారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించిన సభలో కత్తి పద్మారావు రచించిన 'పితస్వామ్య భారతంలో స్త్రీ', 'ఈ దేశం మాది', 'వ్యక్తిత్వ నిర్మాణం-6' పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి విద్య యొక్క అవసరాన్ని గుర్తించి, స్త్రీ విద్యకోసం ఎన్నో అవమానాలు, ప్రమాదాలు ఎదుర్కొని కూడా తమ ఆశయసాధన కోసం కృషి చేశారని వివరించారు. స్త్రీల అభ్యున్నతి కేవలం స్త్రీల చేతుల్లోనే లేదని, దీనికి మహిళాశక్తిని గుర్తించి ప్రోత్సహించిన పూలే, అంబేద్కర్ లాంటి పురుషుల అవసరం కూడా ఉందని ఆమె చెప్పారు. చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కూడా స్త్రీకి అవమానాలు తప్పకపోవడం దురదృష్టకరమన్నారు. స్త్రీలను గౌరవించడం ద్వారా మనం నాగరికులమని నిరూపించుకోవాలని సూచించారు. అదే సావిత్రీబాయి పూలేకి నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. గడ్డం విజయారావు సభకు అధ్యక్షత వహించగా గోళ్ల నారాయణరావు, గుమ్మాసాంబశివరావు, శిఖా ఆకాష్, గార్ల రమేష్ సభలో పాల్గొన్నారు. రంగం రాజేష్ బందం ఉద్యమగీతాలను ఆలపించారు.



భాగవత కథామతం పుస్తకావిష్కరణలో కృష్ణకుమారి, తదితరులు



వ్యక్తిత్వ నిర్మాణం -6 పుస్తకావిష్కరణలో వక్తలు



డప్పుకళాకారులకు పోటీలు

జగ్గయ్యపేట: డప్పు కళాకారులకు పెన్షన్ రూ.5 వేలు, కళాకారులకు డప్పు, గజ్జలు, డ్రెస్సులు ఇవ్వాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కుటుంబరావు కోరారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో బుధవారం జగ్గయ్యపేట మండల డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పుల పండగ, డప్పులు పోటీలు కార్యక్రమం జగ్గయ్యపేట మండల డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఆదిమళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందు భారతదేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్ నాగమణి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నుండి జగ్గయ్యపేట డిపో సెంటర్ వరకు డప్పు కళాకారుల ఆధ్వర్యంలో అంగన్వాడీల చలో కలెక్టరేట్ సందర్భంగా అంగన్వాడీలను అరెస్టుకు నిరసనగా ప్రదర్శన చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్‌లో డప్పు కళాకారులకు పోటీలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు డప్పు కళాకారులు ప్రదర్శన చేసి తహశీల్దార్ ఎం.సూర్యారావుకు డప్పు కళాకారులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు జి ఆదాం, వై ప్రకాష్ రావు, ఆదిమల్ల అబ్రహం, సంజీవరావు, వెంకటేశ్వర్లు, బాబురావు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి


పెన్షన్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు, మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నగరంలో మంజూరైన కొత్త పెన్షన్లను 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్య బాబు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి బుధవారం లబ్ధి దారులకు కాలేజీ లో పంపిణీ చేశారు. సత్యబాబు మాట్లాడుతూ 50వ డివిజన్‌లో ఉన్న 60 మంది పెండింగ్ లబ్ధిదారుల గానూ కేవలం 13 మాత్రమే మంజూరు చేయడం సరికాదన్నారు. అనేకమంది అర్హులైన వారి పెన్షన్లు కరెంట్ బిల్లు పేరుతో తప్పుడు కారణాలు చూపించి నగరంలో వేలాది పెన్షన్లు రద్దు చేశారని వాటిని వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరారు. వికలాంగుల పింఛను ఈ ఐదు సంవత్సరాల్లో ఏమాత్రం పెంపుదల చేయకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వి శ్రీనివా సరావు. నగర మేయర్ అర్.భాగ్యలక్ష్మి కార్పొరేటర్లు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

ప్రజాశక్తి - నందిగామ : మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనవరి 5న సమ్మె చేస్తున్నట్టు నందిగామ ఎంఇఒ పద్మావతికి మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులు బుధవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా నాయకులు వేల్పుల ఏసోబు మాట్లాడుతూ ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లలు సకాలంలో చెల్లించాలని, కనీస వేతనం 16 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ప్రభుత్వం సరాఫరా చేయాలని డిమాండ్ చేశారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్‌లో రూ.ఆర్యవైశ్య విద్యార్థి వసతి గృహం జీర్ణావస్థకు చేరుకోవడంతో దానిని నేటి నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపం నిర్మించాలని సంకల్పించడం జరిగిందని ట్రస్టు బాధ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది గోపు వెంకట శ్రవణ్ కుమార్ తెలిపారు. దానిలో భాగంగా రూ.25 లక్షలతో, దాతల విరాళంతో నూతన ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి బుధవారం శంకుస్థాపన చేశారు.

హస్తకళల ప్రదర్శన ప్రారంభం


ప్రదర్శన ప్రారంభిస్తున్న కె.సునీత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చేతివృత్తులకు, హస్తకళలకు చేయూతను అందించేందుకు నాబార్డు కృషిచేస్తోందని.. చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు సుస్థిర జీవనోపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె.సునీత అన్నారు. నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పటమట, మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన హస్తకళలు, చేనేత, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ మేళాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె.సునీత.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ ఏవో బషీర్, ఏపీ నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ తదితరులతో కలిసి ప్రారంభించారు. స్టాళ్లను పరిశీలించి ఉత్పత్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.సునీత మాట్లాడుతూ వారసత్వ సంపదను మన ముందు తరాలకు అందించేందుకు, అవగాహన కల్పించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. 13 రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, చేతి వృత్తిదారులు తమ ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 69 స్టాళ్లతో పాటు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై అవగాహన కల్పించేందుకు.. ఆర్థిక సాక్షరత పొందించేందుకు బ్యాంకులతో మరో రెండు స్టాళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ నాబార్డు ఎపి చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ 6వ నాబార్డ్ క్రాఫ్ట్ మేళా జనవరి 3 నుంచి 12వ తేదీ వరకు జరుగుతుందని.. వెంకటగిరి, మంగళగిరి, పోచంపల్లి తదితర ప్రాంతాలకు చెందిన చేనేత ఉత్పత్తులతో పాటు కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, పర్యావరణహిత ఉత్పత్తులు, తోలుబొమ్మలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు తదితర స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నంలోని సీఎంఆర్ సెంట్రల్ మాల్‌లో నాబార్డు సహకారంతో నిర్వహిస్తున్న స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమంపైనా ఎం.ఆర్.గోపాల్ అవగాహన కల్పించారు. భవిష్యత్తులోనూ ఇదేవిధంగా చేనేత, హస్తకళలకు నాబార్డ్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాబార్డు జనరల్ మేనేజర్ డాక్టర్ కె.వి.ఎస్. ప్రసాద్, డిజిఎం ఎంఎస్ఆర్ చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 సదస్సు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో 7వ తేదీన జరిగే గ్రూప్2 ఉచిత అవగాహన సదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, డిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్-2 ఉచిత అవగాహన సదస్సు పోస్టర్లను నందిగామ ఆర్‌డిఒ సాయిబాబు, తహశీల్దారు నరసింహారావు బుధవారం ఆవిష్కరించారు. గ్రూప్ 2 ఉచిత అవగాహన సదస్సు 7న ఆదివారం సాయంత్రం 4 గంటలకు నందిగామ రైతుపేట వెంకటేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రూప్ 2 అభ్యర్థులకు అవగాహన కల్పించుటకు ఎన్నో వేల మంది అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగ ఉద్యోగాలు రప్పించుటలో అవగాహన కలిగిన కష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు ముఖ్య వక్తగా హాజరై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు హాజరవుతున్న గ్రూప్2 అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జె.గంగరాజు, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి మహేశ్వర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాటర్ వర్కర్లపై ఎఇ దుర్భాషలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, వాటర్ వర్కర్స్‌పై నందిగామ ఎఇ ఫణి శ్రీనివాసరావు దుర్భాషలాడారు. ఎఇ దుర్భాష లాడటంతో ఇంజినీరింగ్, వాటర్ వర్కర్స్ ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మిక నాయకులు దాసు మాట్లాడుతూ ఎఇ శ్రీనివాసరావు పలుమార్లు కార్మికులను బూతులు తిడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఎఇపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జుజ్జూరులో 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి వీరులపాడు : మండలం జుజ్జురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు క్రికెట్ టోర్నమెంట్‌లో 6 జట్లు పాల్గొన్నట్లు గేమ్స్ కోఆర్డినేటర్ వై.వి.నారాయణ, రాజులు తెలిపారు, క్రికెట్ పిచ్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జి.వి.సత్యనారాయణ ప్రారంభించారు. ఉపాధ్యాయులు జె.రామకృష్ణ, బి.కృష్ణ జోసెఫ్, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి వత్సవాయి : వాసవి క్లబ్ వత్సవాయి వ్యవస్థాపక అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మండల నూతన అధ్యక్షులుగా మద్దు మణికుమార్, కార్యదర్శిగా వాగు ప్రభాకర్ ట్రెజరర్గా పోలిశెట్టి రమేష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ రీజనల్ చైర్మన్ కర్లపాటి కొండ రీజినల్ సెక్రటరీ, చిన్నం ప్రసాద్, కొత్త పురుషోత్తం, రాయపూడి శ్రీకాంత్,2023 ప్రెసిడెంట్ మద్దు హరిబాబు, గుర్రం హనుమంతరావు, మద్దు కోటేశ్వరరావు, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.